ఆంధ్రలో సామాజిక, సాంస్కృతిక జాగృతి

ఆంధ్రప్రదేశ్‌లో ఆధునికయుగంలో భాగంగా అంటే.. 19వ శతాబ్దం ప్రారంభం నుంచి సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం వచ్చింది. సమాజంలోని మూఢ విశ్వాసాన్ని, వివక్షల్ని వ్యతిరేకించడం ఈ చైతన్యం వల్ల సాధ్యమైంది. ముఖ్యంగా.. మానవీయ విలువల్ని పెంపొందింపజేయడం ఈ సామాజిక, సాంస్కృతిక జాగృతి ముఖ్యోద్దేశం. ఆంగ్ల విద్య, బ్రహ్మ సమాజం వంటి సంస్థలు, పత్రికలు మొదలైనవి ఈ ఉద్యమానికి ఊపిరిపోశాయి.

ఈ జాగృతికి క్రైస్తవ మిషనరీలు కూడా ఇతోధికంగా ఉపకరించాయి. 1805లో జమ్మలమడుగు కేంద్రంగా లండన్ మిషనరీ సొసైటీ ప్రారంభమైంది. 1814లో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో చర్చి మిషన్ సొసైటీ తన ప్రచారాన్ని మొదలుపెట్టింది. 1853లో అమెరికా బాప్టిస్ట్ సంఘం రాయలసీమలో పని చేయడం ఆరంభించింది. ఇక కడప, కర్నూలు జిల్లాల్లో గాస్టెల్ మిషన్ పని చేసింది.

పత్రికలు :

తెలుగులో తొలి పత్రిక సత్యదూత. ఇది క్రైస్తవ మత ప్రచారం కోసం 1835లో మద్రాస్ నుంచి వెలువడింది. బళ్లారి క్రైస్తవ మిషనరీ దీన్ని ప్రచురించింది. 1840 నాటి వృత్తాంతి, 1842 నాటి వర్తమాన తరంగిణి, 1862లో హితవాది, 1864లో తత్త్వబోధిని, 1872 నాటి పురుషార్థ ప్రదాయినితో పాటు అనంతరం కాలంలో అనేక తెలుగు పత్రికలు ప్రారంభమై ఇటు సాహిత్య ప్రచారానికి, అటు సాంఘిక సంస్కరణకు కృషి చేశాయి.

విజ్ఞాన శాస్త్రాంశాల్ని ప్రచారం చేసే ఉద్దేశంతో పత్రికలు ప్రారంభించిన వారు ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మ. ఈయన 1881లో సుజన ప్రమోదిని, 1903లో కల్పలత అనే పత్రికలు ప్రారంభించారు. తెలుగులో విజ్ఞాన శాస్త్ర వ్యాసాలు రాసిన తొలి రచయిత ఈయనే. 1891లో న్యాపతి సుబ్బారావు రాజమండ్రి నుంచి 'చింతామణి' పత్రిక ప్రారంభించారు. తెలుగులో నవలల పోటీ నిర్వహించిన తొలి పత్రిక ఇదే. 1893లో మల్లాది వెంకటరత్నం 'తెలుగు జననా' పత్రిక స్థాపించారు. 1894 నుంచి దీన్ని రాయసం వెంకటశివుడు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. 1904లో కందుకూరి ఈ తెలుగు జననా పత్రికకు ఉప సంపాదకులు కావడమే కాకుండా 'విదేశీ నారీమణుల చరిత్ర' అనే శీర్షికను నిర్వహించారు.

అప్పటివరకు ముద్రితం కాని గ్రంథాలను పాఠకుల ముందుకు చేర్చే లక్ష్యంతో పూండ్ల రామకృష్ణయ్య 1885-1904 మధ్య ప్రాంతంలో 'అముద్రిత గ్రంథ చింతామణి' సంస్థను నిర్వహించారు. ఇక తెలుగు పత్రికల గురించి ప్రస్తావించగానే గుర్తుకువచ్చేది 'కృష్ణా పత్రిక'. దీన్ని 1902లో 'దేశభక్త' కొండా వెంకటప్పయ్య మచిలీపట్నం నుంచి ప్రారంభించగా, ముట్నూరి కృష్ణారావు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. సాంఘిక, సాహిత్య సంస్కరణకు ఈ పత్రిక ఎంతగానో కృషి చేసింది.

'దేశోద్ధారక' కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు 1908లో 'ఆంధ్రపత్రిక'ను బొంబాయి నుంచి ప్రారంభించారు. వారపత్రికగా మొదలైన ఈ పత్రిక 1913లో దినపత్రికగా రూపాంతరం చెందింది. ఈయనే 1924లో 'భారతి' మాసపత్రిక ఆరంభించారు. తెలుగు సాహిత్యానికి 'భారతి' చేసిన సేవ అంతాఇంతా కాదు. ఇక తెలంగాణా ప్రాంతంలో 1925లో మాడపాటి హనుమంతరావు 'గోల్కొండ' పత్రిక స్థాపించగా సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వం వహించారు. సాంఘిక చైతన్యానికి, సాహిత్య ప్రచారానికి, తెలుగు భాష అభ్యున్నతి కోసం 'గోల్కొండ' ఎంతో సేవ చేసింది.

కొక్కొండ వెంకటరత్నం పంతులు ప్రారంభించిన ఆంధ్ర భాషా సంజీవని, కొంపెల్ల జనార్ధనరావు 'ఉదయిని', విశ్వనాథ సత్యనారాయణ 'జయంతి', పాటిబండ మాధవశర్మ 'వీణ', ముద్దుకృష్ణ 'జ్వాల' మొదలైన పత్రికలు కూడా చెప్పుకోదగ్గవి. ఇక అనేకమంది సంఘ సంస్కర్తలు కూడా తెలుగునాట సామాజిక, సాంస్కృతిక జాగృతికి కృషి చేశారు.

ముఖ్యంగా.. ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణకు బీజం వేసిన వ్యక్తిగా ఏనుగుల వీరాసామయ్యను గుర్తించవచ్చు. ఈయన హిందూ లిటరరీ సొసైటీలో సభ్యుడిగా ఎంతో సేవ చేశారు. తెలంగాణా ప్రాంతంలో, హైదరాబాద్‌లో, తీరాంధ్రంలో తెనాలి వంటి ప్రాంతాల్లో ఆర్యసమాజం తీసుకొచ్చిన సాంఘిక జాగృతి గణనీయమైంది. 1930 ప్రాంతంలో ఆచార్య నరేంద్ర జీ నాయకత్వంలో ఆర్య సమాజ కార్యకర్తలు నిజాం సర్కారును ఎదిరించే ఉద్యమం చేపట్టారు. అలాగే.. ఆంధ్రదేశంలో దివ్యజ్ఞాన సమాజ ఉద్యమ వ్యాప్తికి కృషి చేయడమే కాక కల్నల్ ఆల్కాట్‌ను ఆంధ్రదేశం రప్పించిన ఘనుడు తల్లాప్రగడ సుబ్బారావు.

తెలుగునాట సామాజిక జాగృతికి కృషి చేసిన వారిలో అగ్రగణ్యుడు రఘుపతి వెంకటరత్నం నాయుడు. బ్రహ్మ సమాజ ఆదర్శాలను వ్యాప్తి చేయడంలో ఈయన కృషి ఎన్నదగింది. ఈయన 1891లో సాంఘిక శుద్ధి సంఘం స్థాపించారు. బ్రహర్షి, అభినవ సోక్రటీస్ వంటి బిరుదులు పొందారు. దేవదాసీ పద్ధతిపై పోరాడటమే కాకుండా బ్రహ్మ ప్రకాశిక, ఫెలో సర్కార్, పీపుల్స్ ఫ్రెండ్ వంటి పత్రికల్ని స్థాపించారు. ఇక పిఠాపురం రాజా ఆర్థిక సహాయంతో కాకినాడలో ఆంధ్ర బ్రహోపాసన మందిరం, బ్రహ్మ ధర్మ ప్రచార నిధి వంటి సంస్థల్ని స్థాపించి రఘుపతి వెంకటరత్నం నాయుడు ఆదర్శ సమాజం రావాలని తపించారు.

కొమర్రాజు :

చరిత్ర, పరిశోధనల్ని పరిచయం చేసి తెలుగులో చారిత్రక, వైజ్ఞానిక గ్రంథాలు లేని కొరతను తీర్చిన వారు కొమర్రాజు లక్ష్మణరావు. తెలు

గులోనే కాదు భారతీయ భాషల్లోనే తొలి విజ్ఞాన సర్వస్వంగా నిలిచిన 'ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం' (ఎన్‌సైక్లోపీడియా) రూపకర్త కొమర్రాజు. అందుకే ఆంధ్ర చరిత్ర పరిశోధక పితామహుడుగా ఈయన పేరొందారు. కొమర్రాజు 1901లో హైదరాబాద్‌లోని రావిచెట్టు రంగారావు గృహంలో 'శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం' స్థాపించారు. తెలంగాణాలో తెలుగు భాషాస్థితిని మెరుగుపరచడం ఈ నిలయం లక్ష్యం.

గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యదేవర కాళేశ్వరరావు తదిత రులతో కలసి కొమర్రాజు 1906లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించారు. దీని ద్వారా అబ్రహం లింకన్ జీవిత చరిత్ర, జీవ శాస్త్రం, రసాయన శాస్త్రం తదితర గ్రంథాల్ని ఆయన ముద్రించారు. చిలుకూరి నారాయణరావు 'ఆంధ్రుల చరిత్ర', కట్టమంచి రామలింగారెడ్డి 'అర్థ శాస్త్రం', పేలాల సుబ్బారావు 'రాణి సంయుక్త' వంటి అరుదైన గ్రంథాల్ని కొమర్రాజు అందించారు. ఈయనే స్వయంగా మహ్మదీయ మహాయుగం, హిందూ మహాయుగం, శివాజీ చరిత్ర వంటి గ్రంథాలు రాశారు. తెలంగాణా ఆంధ్రజన సంఘానికి అనుబంధంగా స్థాపించిన 'ఆంధ్ర పరిశోధక మండలి'ని కొమర్రాజు మరణానంతరం 'లక్ష్మణరాయ పరిశోధక మండలి'గా పేరు పెట్టారు.

కందుకూరి వీరేశలింగం :

తెలుగునాట సాంఘిక చైతన్యానికి ఆంధ్రదేశ రాజారామ్మోహనరా య్‌గా పేరొందిన కందుకూరి వీరేశలింగం చేసిన కృషి గొప్పది. ఆంధ్ర జాతి పునర్వికాస పిత కందుకూరి. మద్రాస్ జాతీయ కాంగ్రెస్ సమా వేశంలో మహదేవ గోవింద రనడే కందుకూరిని 'దక్షిణ భారతదేశ విద్యా సాగరుడు' అని కొనియాడాడు. 1893లో కందుకూరికి బ్రిటిష్ ప్రభుత్వం 'రావు బహద్దూర్' బిరుదునిచ్చింది. 1881 డిసెంబర్ 11న ఆంధ్రదేశంలో తొలి వితంతు పునర్వివాహం జరిపించిన పుణ్యమూర్తి కందుకూరి. వివేకవర్ధిని, హాస్య సంజీవని, సతీహితబోధిని వంటి ఎన్నో పత్రికల్ని ఈయన స్థాపించారు.

తొలి తెలుగు నవల 'రాజశేఖర చరిత్ర'ను రాసింది కందుకూరి వారే. గద్య తిక్కన, గద్య వాఙ్మయ బ్రహ్మ వంటి బిరుదులు ఈయ నకు ఉన్నాయి. స్త్రీ విద్య, వితంతు పునర్వివాహం వంటి అంశాలపై కందుకూరికి ఉన్న భావాల్ని కొక్కొండ 'ఆంధ్ర భాషా సంజీవని' పత్రిక తీవ్రంగా విమర్శించిన సందర్భమూ లేకపోలేదు. అయినా తన హేతువాద దృక్పథాన్ని, సాంఘిక సంస్కరణాభిలాషను వ్యక్తం చేయ డానికి కందుకూరి ఏనాడూ వెనుకంజ వేయలేదు. 1887లో సంఘ సంస్కరణ సమాజాన్ని, 1897లో ప్రార్థనా సమాజాన్ని రాజమండ్రిలో ఈయన స్థాపించారు. హితకారిణి సమాజాన్ని స్థాపించి తన ఆస్తిమొ త్తాన్ని ఆ సంస్థకు దానం చేసిన ధన్య జీవి కందుకూరి.

ఆది-ఆంధ్ర ఉద్యమం :

ఈ సామాజిక, సాంస్కృతిక చైతన్యంలో భాగంగా ఆంధ్రదేశంలో దళిత ఉద్యమాలు కూడా ప్రారంభమయ్యాయి. ఇందులో ప్రధానంగా చెప్పుకోదగ్గది ఆది హిందూ ఉద్యమ ప్రభావంతో వచ్చిన ఆది ఆంధ్ర ఉద్యమం. మొత్తం భారతదేశంలో తొలి నివాసస్థులు సింధు నాగరిక ప్రజలు. వారిపై దాడి చేసిన వారు విదేశాల నుంచి వచ్చిన ఆర్యులు. కాలక్రమంలో ఈ ఆర్యులు అగ్ర కులాలుగా, అసలైన భారతీయ మూలాల్ని కలిగిన ప్రజలు నిమ్న కులాలుగా ఏర్పడ్డారని, అస్పృశ్య లుగా పరిగణిస్తోన్న అసలైన భారతీయ మూలం కలిగిన వారని చాటి చెప్పేదే ఆది హిందూ ఉద్యమం. ఈ ఉద్యమాన్ని మహారాష్ట్రలో గోపాల్ బాబా వాలంకార్, ఉత్తరప్రదేశ్‌లో స్వామి అచ్యుతానంద జీ, పంజాబ్‌లో మంగురాం, ఆంధ్రప్రదేశ్‌లో భాగ్యరెడ్డి వర్మ, శ్యాం సుందర్ తదితరులు నడిపారు. వీరి దృష్టిలో దళిత తత్వమే భారతీయ త్వానికి మూలం. ఈ ఆది-హిందూ ఉద్యమమే కర్ణాటకలో ఆది-కర్ణా టక అని, తమిళనాడులో ఆది-ద్రావిడ అని, పంజాబ్‌లో ఆది-ధార్మి అని, ఇక మన ప్రాంతంలో ఆది-ఆంధ్ర అని తెరపైకి వచ్చింది.

ఆది ఆంధ్ర ఉద్యమం 1917-32 వరకు మొదటి దశగా, 1932-50 వరకు రెండో దశగా సాగింది. 1911లోనే భాగ్యరెడ్డి వర్మ హైదరా బాద్‌లో ఆది హిందూ సామాజిక సేవా సమాఖ్య లేదా మన్య సంఘాన్ని స్థాపించడం విశేషం. 1917లో బెజవాడలో జరిగిన మొట్ట మొదటి ప్రాదేశిక పంచమ సదస్సుకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహిం చారు. గూడూరు రామచంద్రరావు ఏర్పాటు చేసిన ఈ సదస్సుతోనే కోస్తా ప్రాంతంలో దళిత ఉద్యమం ఆది ఆంధ్ర ఉద్యమం మొదలైంది.

కొన్ని ఆది ఆంధ్ర సదస్సులు వాటి వివరాలు కింది విధంగా ఉన్నా యి.

ఎ) మొదటి ఆది ఆంధ్ర ఉద్యమం (1919) - మచిలీపట్నం - భా గ్యరెడ్డి వర్మ అధ్యక్షుడు
బి) రెండో ఆది ఆంధ్ర ఉద్యమం (1920) - గుడివాడ - భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షుడు
సి) మూడో ఆది ఆంధ్ర ఉద్యమం (1922) - ఏలూరు - నరాలశెట్టి దేవేంద్రుడు అధ్యక్షుడు

ఇక మొట్టమొదటి జిల్లా స్థాయి ఆది ఆంధ్ర సదస్సు 1921లో అమ లాపురంలో జరిగింది. ఇలాంటి సదస్సులు మాత్రమే కాకుండా దళి తుల అభ్యున్నతికి పాటు పడేందుకు అనేక రూపాల్లో కృషి జరిగింది. ఉదాహరణకు.. బలహీన వర్గాలకు రుణ సదుపాయాన్ని అందిస్తూ 19 22లో వుండ్రు తాతయ్య ఆది ఆంధ్ర పరపతి సంఘాన్ని స్థాపించారు. ఈయనే దళితుల కోసం పాఠశాలల్ని సైతం ప్రారంభించారు. ఇలాంటి దళిత పాఠశాలనే బొజ్జా అప్పలస్వామి 1930లో తూర్పు గోదావరి జిల్లా కందికుప్పలో ప్రారంభించారు.

మరోవైపు దళిత పిల్లల కోసం తొలి వసతి గృహాన్ని 1928లో జ్వాలారంగస్వామి ప్రారంభించారు. ఆది ఆంధ్ర మహాత్మ అనే బిరుదు కలిగిన రంగస్వామి జై భీమ్, వీరభారతి అనే పత్రికలనే కాకుండా 'నిమ్న జాతుల చరిత్ర' పుస్తకాన్ని కూడా రాశారు. దిడ్ల పుల్లయ్య 'ఆది ఆంధ్ర', ఉండ్రు సుబ్బారావు 'నవ జీవన', చుట్టుమళ్ల వెంకటరత్నం 'జీవన జ్యోతి' వంటి దళిత పత్రికలు కూడా దళిత జన

చైతన్యానికి విశేష కృషి సలిపాయి.

1932 నవంబర్ 1న నాటి మద్రాస్ ముఖ్యమంతి పి.సుబ్బరాయన్ మద్రాస్ శాసనసభలో హరిజనులకు హిందూ దేవాలయాల్లో ప్రవేశించే హక్కు కల్పిస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. దీన్ని. టి.ఏ.రాజలింగం చెట్టియార్ బలపరిచారు. 1933లో కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా సిద్ధాంతం గ్రామంలో దేవాలయాల్లో హరిజనుల ప్రవేశానికి గాంధీజీ స్వయంగా నాయకత్వం వహించడం విశేషం.

జస్టిస్ పార్టీ అవిర్భావం :

తెలుగు నేలలో జస్టిస్ పార్టీ కూడా తన ప్రభావాన్ని చూపింది. 1916, నవంబర్ 20న బ్రాహ్మణేతరులు మద్రాస్‌లో సమావేశమై బ్రాహ్మణేతరుల అభివృద్ధి కోసం సౌత్ ఇండియన్ పీపుల్స్ అసోసియేషన్ అనే ఉమ్మడి స్టాక్ కంపెనీ ఏర్పాటు చేశారు. దీనికి కొనసాగింపుగా సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్ అనే రాజకీయ సంఘం ఏర్పడింది. ఇదే జస్టిస్ పార్టీగా నిలిచింది. ఈ జస్టిస్ ఉద్యమ ప్రారంభకులు సి.ఎన్.ముదలియార్, టి.ఎం.నాయర్, పి.త్యాగరాయశెట్టి. వీరు తమ పార్టీ లక్ష్యాల వ్యాప్తికి జస్టిస్ ద్రావిడన్, ఆంధ్ర ప్రకాశిని పత్రికల్ని స్థాపించారు.

జస్టిస్ పార్టీ తొలి సమావేశం 1917, జూలై 19న కోయంబత్తూర్‌లో పి.రామరాయ నింగారి అధ్యక్షతన జరిగింది. దీనికి రఘుపతి వెంకట రత్నం నాయుడు కూడా హాజరయ్యారు. ఇక రాయలసీమలో జస్టిస్ పార్టీ మొదటి సమావేశం 1917, నవంబర్ 3న పులివెందులలో జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనకు ముఖ్య కారణం జస్టిస్ పార్టీ చేసిన కృషే. జస్టిస్ ఉద్యమం సాహితీ రంగానికి కూడా వ్యాపించింది. 1927, మే 23న తెనాలిలో తాపీ ధర్మారావు అధ్యక్షతన బ్రాహ్మణేతర రచయితల సమావేశం జరిగింది.

నమూనా ప్రశ్నలు

1) గుంటూరు (నిడమర్రు)లో చార్వాక విద్యాపీఠం స్థాపకులు?

ఎ) ఇన్నయ్య బి) తాపీ ధర్మారావు
సి) బి.రామకృష్ణ డి) జి.రాధాకృష్ణ

సమాధానం : సి

2) దేవాలయాలపై బూతు బొమ్మలెందుకు? గ్రంథ రచయిత?

ఎ) తాపీ ధర్మారావు బి) కొడవటిగంటి కుటుంబరావు
సి) చలం డి) గోరా

సమాధానం : ఎ

3) తొలి తెలుగు హేతువాద రచయిత?

ఎ) గురజాడ అప్పారావు బి) వేమన
సి) కందుకూరి వీరేశలింగం పంతులు
డి) త్రిపురనేని రామస్వామి చౌదరి

సమాధానం : డి

4) మొట్టమొదటి ఆది ఆంధ్ర సదస్సు ఏ జిల్లాలో జరిగింది?

ఎ) గుంటూరు బి) కృష్ణా
సి) విశాఖపట్నం డి) రాజమండ్రి

సమాధానం : కృష్ణా

5) ఆత్మగౌరవ ఉద్యమం ఏ రాష్ట్రంలో బహుళ ప్రాచుర్యం పొందింది?

ఎ) కేరళ బి) తమిళనాడు
సి) ఆంధ్రప్రదేశ్ డి) కర్ణాటక

సమాధానం : తమిళనాడు

6) హితసూచని గ్రంథకర్త?

ఎ) సామినేని ముద్దు నరసింహం
బి) గోరా సి) గురజాడ
డి) తాపీ ధర్మారావు

సమాధానం : ఎ

7) 'నవ జీవన' దళిత పత్రికను తీసుకొచ్చినవారెవరు?

ఎ) చుట్టుమల్ల వెంకటరత్నం బి) ఉండ్రు సుబ్బారావు
సి) గురజాడ డి) దిడ్ల పుల్లయ్య

సమాధానం : బి

8) వెట్టి చాకిరి నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి?

ఎ) గాజుల లక్ష్మీనరసు బి) ఏనుగుల వీరాస్వామి
సి) టి.త్యాగరాయశెట్టి డి) కందుకూరి

సమాధానం : ఎ

9) జస్టిస్ పార్టీ సమావేశం రాయలసీమలో తొలుత ఎక్కడ జరిగింది?

ఎ) అనంతపురం బి) కర్నూలు
సి) పులివెందుల డి) చిత్తూరు

సమాధానం : సి

10) అముద్రిత గ్రంథ చింతామణి స్థాపకులెవరు?

ఎ) న్యాపతి సుబ్బారావు బి) పూండ్ల రామకృష్ణయ్య
సి) కొండా వెంకటప్పయ్య
డి) ఆచంట సాంఖ్యాయన శర్మ

సమాధానం : బి

11) తెలుగు జనానా స్థాపకులు?

ఎ) రాయసం వెంకటశివుడు బి) మల్లాది వెంకటరత్నం
సి) ఉమారంగ నాయకులు డి) కందుకూరి

సమాధానం : బి

12) పురుషార్థ ప్రదాయిని పత్రిక సంపాదకులు?

ఎ) ఉమారంగ నాయకులు బి) పూండ్ల రామకృష్ణయ్య
సి) గురజాడ డి) కొండా వెంకటప్పయ్య

సమాధానం : ఎ

13) కల్నల్ ఆల్కాట్‌ను ఆంధ్ర దేశానికి ఆహ్వానించిన ఆంధ్రుడు?

ఎ) రఘుపతి వెంకటరత్నం నాయుడు
బి) జాలా రంగస్వామి
సి) తల్లాప్రగడ సుబ్బారావు
డి) అయ్యదేవర కాళేశ్వరరావు

సమాధానం : సి

14) ఆంధ్రపత్రిక స్థాపకులు?

ఎ) కాశీనాథుని నాగేశ్వరరావు

బి) మాడపాటి హనుమంతరావు

సి) రఘుపతి వెంకటరత్నం నాయుడు

డి) అయ్యదేవర కాళేశ్వరరావు

సమాధానం : ఎ

15) 'ఆంధ్రుల చరిత్ర' గ్రంథకర్త?

ఎ) కొమర్రాజు లక్ష్మణరావు పంతులు

బి) ఏనుగుల రామమూర్తి

సి) పాటిబండ్ల మాధవ శర్మ

డి) చిలుకూరి వీరభద్రరావు

సమాధానం : డి

16) ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక నిర్వాహకులు?

ఎ) జయంతి రామయ్య పంతులు

బి) గిడుగు రామ్మూర్తి పంతులు

సి) తల్లాప్రగడ సుబ్బారావు

డి) కొమర్రాజు లక్ష్మణరావు పంతులు

సమాధానం : ఎ

17) జై భీమ్ పత్రిక స్థాపకులు?

ఎ) జాలా రంగస్వామి బి) కుసుమ ధర్మన్న కవి

సి) ఉంద్రు సుబ్బారావు డి) దిడ్ల పుల్లయ్య

సమాధానం : ఎ

18) తెలుగునాట ఆది ఆంధ్ర ఉద్యమానికి మూలస్తంభం వంటివారెవరు?

ఎ) బొజ్జా అప్పలస్వామి బి) నరాలశెట్టి దేవేంద్రుడు

సి) భాగ్యరెడ్డి వర్మ డి) ఉంద్రు తాతయ్య

సమాధానం : సి

19) దళిత పిల్లల కోసం తొలి వసతి గృహాన్ని ఏర్పాటు చేసింది?

ఎ) జాలా రంగస్వామి బి) చుట్టుమళ్ల వెంకటరత్నం

సి) ఉంద్రు సుబ్బారావు డి) కుసుమ ధర్మన్న కవి

సమాధానం : ఎ

20) గాంధీజీ ఆంధ్రదేశంలో ఎక్కడి దళితులు దేవాలయ ప్రవేశానికి నాయకత్వం వహించారు?

ఎ) సిద్ధాంతం బి) కొవ్వూరు

సి) చుండూరు డి) రాజమండ్రి

సమాధానం : ఎ